



వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

బాదుడు షురూ..!



- 1 నుంచి రిజిస్ట్రేషన్ విలువ పెంపు
- 15 నుంచి 45 శాతం వరకూ పెంచేందుకు చర్యలు

ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరలు, పెరిగిన విద్యుత్ చార్జీలతో సతమతమవుతున్న ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం మరో బాదుడుకు రంగం సిద్ధం చేసింది. భూముల మార్కెట్ విలువ అమాంతం పెంచేందుకు చర్యలు చేపట్టింది. జనవరి 1 నుంచి పెంచిన భూముల విలువను అమలు చేయాలని భావించినా కొన్ని కారణాల వల్ల దాన్ని ఫిబ్రవరి 1నుంచి అమలు చేయనున్నారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్, రెవెన్యూ అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేయడంతో వారు ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 24 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోని భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల విలువలు అమాంతంగా పెంచేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రెవెన్యూ అధికారులు సన్నద్ధమవుతున్నారు.

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ప్రజలపై మరో కొత్త బాదుడు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భూముల మార్కెట్ విలువ అమాంతం పెంచేందుకు చర్యలు చేపట్టింది. నూతన సంవత్సరం ఆరంభం నుంచే పెంచిన భూముల విలువను అమలు అమలు చేయాలని భావించినా కొన్ని కారణాల వల్ల దాన్ని ఫిబ్రవరి 1నుంచి అమలు చేయనున్నారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్, రెవెన్యూ అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేయడంతో వారు ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 24 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోని భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల విలువలు అమాంతంగా పెంచేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రెవెన్యూ అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే భూముల విలువ ఎక్కువగా ఉందనుకునే ఏరియాల్లో 15 శాతానికి తక్కువ కాకుండా పెంచాలని, భూముల విలువ తక్కువగా ఉందనుకునే ఏరియాల్లో 45 శాతం వరకు పెంచాలని సర్కారు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ మేరకు పెంపుపై రిజిస్ట్రేషన్, రెవెన్యూ అధికారులు తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఎక్కడ ఏ విధంగా భూముల విలువ పెంచాలనే దానిపై నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపారు. కొత్త నిబంధనల ప్రకారం పట్టణ ప్రాంతాల్లో తక్కువగా ఉన్నా.. గ్రామీణ ప్రాంతాల్లోని భూముల విలువను అమాంతంగా 45 శాతం వరకు పెంచనున్నారు. కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీలు, గ్రామ పంచాయతీల వారీగా రెసిడెన్షియల్, కమర్షియల్ నిర్మాణాల విలువనూ పెంచనుంది. పట్టణాల్లోని అపార్టుమెంట్లోని ప్లాట్లు, నివాస భవనాలకు చదరపు అడుగు విలువ రూ.900 నుంచి రూ.1,400 వరకు పెరగనుంది. ప్రాంతాల వారీగా స్థలం విలువలను బట్టి రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పెంచిన మార్కెట్ విలువలు నూతన సంవత్సరం కానుకగా ప్రజలపై భారం మోపనున్నారు. పెంచిన విలువలపై ఈనెల 20వ తేదీ లోపు సబ్ రిజిస్ట్రార్లు డేటా ఎంట్రీ చేశారు. వాటిపై 24వ తేదీ వరకు ప్రజల నుంచి అభ్యంతరాలు ఉంటే స్వీకరించారు. ఫిబ్రవరి 1 నుంచి పెంచిన విలువల ప్రకారం రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు చేపట్టారు. ప్రభుత్వం ఆదాయం కోసం మార్కెట్ విలువను పెంచడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కర్నూలు నగరంలోని విద్యా నగర్, మేడం కంపౌండ్ ప్రాంతాల్లో గజం భూమి విలువ దాదాపు రూ.45 వేల వరకు ఉంది. ప్రస్తుతం అక్కడ 15 శాతం పెంచితే రూ.6,750 వరకు పెరుగుతుంది. భూమి విలువ గజానికి రూ.52,750కు చేరుతుంది. నంద్యాల పట్టణంలోని కల్పనా సెంటర్, షరాఫ్ బజార్, శ్రీనివాస నగర్ ప్రాంతాల్లో ప్రస్తుతం గజం విలువ రూ.25 వేలు ఉంది. 10 నుంచి 20 శాతం పెంచితే గజానికి రూ.5వేలు పెరగనుంది. గజం భూమి విలువ రూ.30వేలకు చేరనుంది. ఇలా అన్ని ప్రాంతాల్లో భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచనున్నారు. క్రయ విక్రయాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో భూమి, స్థలాల విలువలు తప్పనిసరిగా పెంచేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.



పెంచడం సరికాదు

గత ప్రభుత్వం మూడు, నాలుగు సార్లు పెంచింది. దాంతో రిజిస్ట్రేషన్ విలువలు పెరిగిపోయి ప్రజలు కొనుగోలు చేయాలంటే భయపడుతున్నారు. కొనుగోలు శక్తి కన్నా అధికంగా విలువలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం సులభంగా ఆదాయం పెంచుకోవడానికి ప్రయత్నిస్తోంది. రిజిస్ట్రేషన్ విలువల పెంపు ప్లాట్లు, స్థలాల అమ్మకాలపై ప్రభావం చూపుతుంది. ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. అవకాశం ఉంటే రిజిస్ట్రేషన్ విలువలను తగ్గించాలి తప్ప పెంచడం సరికాదు.

- ఇరిగినేని పుల్లారెడ్డి, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు.

పిజిఆర్ఎస్ వినతులు పరిష్కరించాలి

- హాలహర్వి సర్వేయర్ పై చర్యలు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పిజిఆర్ఎస్ గ్రీవెన్స్‌కు వచ్చే వినతుల పట్ల అలసత్వం తగదని వెంటనే వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం జిల్లాకలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎటి ట్యుబ్యు ఆప్షన్ కింద మండల సర్వేయర్, హాలహర్వి వద్ద 58 రోజులుగా దరఖాస్తును ఇంత వరకు ఓపెన్ చేసి చూడలేదని, సంబంధిత సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలని సర్వే ఎడిని కలెక్టర్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్‌కు సంబంధించిన దరఖాస్తు ఏడు రోజులుగా పెండింగ్‌లో ఉందని, కర్సిక శాఖ లాగిన్ లో గత 15 రోజులుగా ఒక దరఖాస్తు ఇంతవరకు ఓపెన్ చేసి చూడలేదని, వచ్చే ఒకటి, రెండు అర్జీలు కూడా ఓపెన్ చేసి చూడకపోతే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. లాగిన్లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూడాలని, గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రీఓపెన్ కేసులకు సంబంధించి 96 అర్జీలు రీఓపెన్ అయ్యాయని, అందులో పత్తికొండ ఆర్‌డిఓ వద్ద 35, సబ్ కలెక్టర్ ఆదోని వద్ద 27 ఉన్నాయని వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇంఛార్జి డిఆర్ఒ బి.కె.వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి కుష్ఠు వ్యాధి అవగాహన

జిల్లాలో ఈనెల 30 నుండి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించనున్న స్పర్శ కుష్ఠు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ స్పర్శ కుష్ఠు వ్యాధి అవగాహన కార్యక్రమానికి సంబంధించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమిష్టి కృషితో జిల్లాను కుష్టు రహిత జిల్లాగా చేయాలని తెలిపారు. కుష్టు వ్యాధి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాగ్నసిస్, చికిత్స ఉచితంగా లభిస్తున్నాయన్నారు. తొలి దశలోనే కుష్టు వ్యాధిని గుర్తించి, పూర్తి చికిత్స అందిస్తే, జబ్బును పూర్తిగా నయం చేసి అంగవైకల్యాలను నివారించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కుష్టు, ఎయిడ్స్ అండ్ టిబి అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.శాంతికళ, జిల్లా న్యూక్లియస్ వైద్యాధికారి డాక్టర్ జి.మల్లికార్జున రెడ్డి, జి.విజయ ప్రకాష్, వై.సుబ్రమణ్యం పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టరేట్ ఎదుట విద్యార్థి సంఘాల ధర్నా

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఫీజుల పేరుతో విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు నారాయణ, శ్రీచైతన్యపై చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలకు కూటమి ప్రభుత్వం తొత్తుగా మారిందన్నారు. సోమవారం నగరంలోని గౌరీ గోపాల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, గాంధీ విగ్రహం ముందు ధర్నా చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఎఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఐడిఎస్ఒ రాష్ట్ర అధ్యక్షులు హరీష్ కుమార్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బి.మహేంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో నారాయణ, శ్రీచైతన్య కళాశాలలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై వేధింపులకు గురి చేస్తున్నాయని మండిపడ్డారు. ర్యాంకుల కోసం విద్యార్థుల మధ్య తారతమ్యాలు సృష్టిస్తూ విద్యార్థుల మరణాలకు కారణమైన కార్పొరేట్ విద్యాసంస్థల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా విద్యాసంస్థల తొత్తుగా మారి ఫీజులు దోపిడీకి కారణమవుతుందన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరిస్తున్నాం. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప నగర కార్యదర్శి సాయి, పిఎస్ఎన్ కన్వీనర్ అమర్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అఖండ, ,ఎఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు నాగార్జున, ఎఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అభి, సహాయ కార్యదర్శి కుమార్,, ఎస్ఎఫ్ఐ జిల్లా, ఎస్ఎఫ్ఐ నగర నాయకులు అబ్బు, నాయకులు మనోహర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఎటిసి విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి

- ఎపి ఆటో ట్రాలీ డ్రైవర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆటో, ఇతర వాహనాల ఎఫ్‌సిలను ఇప్పుడు ఉన్న పద్ధతిలో కాకుండా నూతనంగా ఆటోమేటిక్ టెస్టింగ్ కేంద్రాల ఎటిసి విధానాన్ని తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎపి ఆటో ట్రాలీ డ్రైవర్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్, సిఐటియు న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు కొత్త బస్టాండ్ ఆవరణలో ఆటోయూనియన్ న్యూ సిటీ అధ్యక్షులు ఎస్.హుసేన్‌వలి అధ్యక్షతన ధర్నా చేశారు. ఎపి ఆటో ట్రాలీ డ్రైవర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్, న్యూ సిటీ కమిటీ కార్యదర్శి బి.రాధాకృష్ణ, ఆటో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో ఎటిసి విధానాన్ని వాహన యజమానులు కార్మికులు వ్యతిరేకించినా తిరిగి రాష్ట్ర ప్రభుత్వం వాహనల సామర్థ్య పరీక్షలు (పిట్‌నెస్)లను ఎటిసిల పేరుతో ప్రయివేట్ వారికి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించడం తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రయివేట్ సంస్థల ద్వారా రాష్ట్ర ఖజానాను నింపుకోవడానికి ఈ ఎటి సి విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని దీనివల్ల వాహన యజమానులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ప్రైవేట్ వ్యక్తులు ఇప్పుడున్న జనాలను బదులుగా అధిక చలానాలు వసూలు చేస్తారని మెగా జిల్లాలో ఒకటే సెంటరును కేటాయించడం వల్ల జిల్లా వ్యాప్తంగా వచ్చే వందల వాహనాలు ఎఫ్‌సిలు కావాలంటే ఒకటి రెండు రోజులు పట్టే సూచనలు ఉన్నాయన్నారు. తక్షణమే ప్రభుత్వం ఆలోచించి పాత పద్ధతిలోనే ఆర్‌టిఎ ఆఫీసులో ఎఫ్‌సిలు చేయాలని, ఎటిసి విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆదేశాల కాపీలను దహనం చేశారు. న్యూసిటీ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు ఎస్.మాలిక్‌బాష, నబిఆటో యూనియన్ సీనియర్ నాయకులు అయ్యా స్వామి వివిధ అడ్డాల నాయకులు నాగార్జున మురళి ఉల్సాల కాజా, వెంకటేష్, శంకర్, వెంకటేశ్వర్లు, శీను ,మాలిక్ భాష, నాగరాజు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

కర్నూలు చిన్నపార్కుదగ్గర నిరసన

రవాణాశాఖ కార్యాలయాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని కోరుతూ, ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ (ఎటిసి) సెంటర్లను ఏర్పాటు చేయరాదని, సెన్సార్ ఫిట్నెస్ ట్రాకులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఎపి ఆటోఅండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నగర ఉపాధ్యక్షులు దూదేకొండ కుమార్ అధ్యక్షతన సోమవారం కర్నూలు చిన్న పార్కు ఆటో స్టాండ్ దగ్గర నిరసన తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు జె.రవికుమార్, పి.మహమూద్ మాట్లాడుతూ రవాణా రంగాన్ని కుదేలు చేసి కార్మికులను కార్పొరేట్ల కింద బానిసలుగా మార్చే విధంగా కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలన్నారు. రవాణా కార్యాలయాలను ప్రైవేటీకరణ అడ్డుకోవాలని, నిరుద్యోగులకు లక్షల మందికి స్వయం ఉపాధినిచ్చే ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని కాపాడుకోవాలన్నారు. రానున్న రోజుల్లో జరిగే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఆటో యూనియన్ నగర నాయకులు వెంకటస్వామి, నూర్‌బాషా, గోపాలకృష్ణ, నాగరాజు, బి.చంద్ర శేఖర్, సురేష్ , ఆటో కార్మికులు పాల్గొన్నారు.



కొత్తబస్టాండ్ ఆవరణలో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ఆదర్శ సర్పంచికి కేంద్ర అవార్డు

ఢిల్లీ గణతంత్ర వేడుకలో జయన్నకు అభినందన

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



కర్నూలు మండలం బి తాండ్రపాడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో జయన్నకు ఉత్తమ సర్పంచిగా గుర్తింపునిస్తూ ఈనెల జనవరి 26న ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయనకు పిలుపు వచ్చింది. పంచాయతీరాజ్ కేంద్ర మంత్రి రాజీవ్ రంజాన్ సింగ్ ఆయనకు అవార్డును ప్రదానం చేశారు.

ఉత్తమ సర్పంచుగా గుర్తింపు : బి తాండ్రపాడు గ్రామ సర్పంచి కోడుమూరు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుపోగు జయన్న, టిడిపి సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో గ్రామ అభివృద్ధిపై దష్టి పెట్టారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. అనేక కార్యక్రమాలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ అభివృద్ధి చేశారు. వీటికి తోడు తాగునీటి కోసం ఇంటింటికి కులాయి నిర్మించేందుకు తగిన కృషిని చేశారు. జయన్న కృషిని గుర్తించిన రాష్ట్రప్రభుత్వం జిల్లా అధికారులు ఆయన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రకటించారు. అందులో భాగంగా ఈనెల 26న ఢిల్లీకి వెళ్లి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన స్వయంగా కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్‌తో అవార్డును అందుకున్నారు.

గ్రామంలో అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నామని జయన్న అన్నారు. కేవలం ఏడాది కాలంలోనే సుమారు రూ.కోటికి పైగా నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని, సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని మరింత అభివృద్ధి వైపుకు నడిపించాలన్నదే నా ఆకాంక్ష అన్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. నా ఈ విజయానికి సహకరించిన నాయకులకు, అధికారులకు, బి.తాండ్రపాడు గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

పరిష్కార పురోగతిని అర్జీదారుడుకి తెలపాలి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు13 అర్జీలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదులు పునరావృతం కాకుండా, సమస్యల పరిష్కార దశను ఎప్పటికప్పుడు అర్జీదారుడికి తెలపాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలు ఒక్కొక్కటిగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఇ.రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఒ జునైద్, ఎంఇ సత్య నారాయణ, టిపిఆర్ఒ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.



నిబంధనలు పాటిస్తే నిజమైన హీరోలు

రోడ్డు భద్రత సదస్సులో డిటిసి శాంతకుమారి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రోడ్లపై విన్యాసాలు చేయడం కాదు రోడ్డు భద్రతల నియమాలను పాటించి నవారే నిజమైన హీరోలని కర్నూలు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డిటిసి) అన్నారు. సోమవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 36వ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సును కర్నూలు పోలీసులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ దేశంలో అత్యధిక ప్రమాదాలు అతివేగం వల్ల జరుగుతున్నాయన్నారు. ఏడాదికి సుమారు 1,50,000 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారన్నారు. ఇందులో 44శాతం 2వీలర్లవల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. మొత్తం ప్రమాదాల్లో 70శాతం హైవేలపై జరుగుతున్నాయన్నారు. ఇందులో అత్యధికంగా యువకులే ఉన్నారన్నారు. ప్రమాదాల్లో తప్పు చేసిన వారే కాకుండా అమాయక ప్రజలు సైతంబలి అవుతున్నారన్నారు. ప్రతి ప్రయాణికుడు వాహనదారుడు వేగ పరిమితులను అనుసరించి డ్రైవింగ్ చేయాలని అన్నారు. హెల్మెట్‌ను ధరించడం ద్వారా 40 శాతం పైబడి రోడ్డు ప్రమాదాల నుంచి ప్రాణాలు రక్షించుకోవచ్చు అన్నారు. మత్తు పదార్థాలు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని చెప్పారు. ఆర్‌డిఒ భరత్ చవన్ మాట్లాడుతూ ప్రతి 1000 కిలోమీటర్లలో రోజుకు 2000 మంది బాధితులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. జనాభాతో పాటు రోజురోజుకు వాహనాల సంఖ్య కూడా పెరుగుతోందని దానికి సమాంతరంగా ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి అన్నారు. రోడ్డు భద్రతలో భాగంగా 4ఇ (ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, ఎంఫోర్స్మెంట్, ఎమర్జెన్సీ క్యారీ) విధానాన్ని అనుసరించాలన్నారు. భద్రతతోనే కలలు సాధ్యమవుతాయన్నారు. ఎంవిఐ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఒకటిన్నర లక్ష నుంచి 1.60 లక్షల మంది చనిపోగా 5 లక్షల మంది గాయాల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రమాదరహిత దేశం కోసం కృషి చేస్తుందన్నారు. కర్నూలు నగర ట్రాఫిక్ ఇన్‌ఛార్జి డిఎస్‌పి ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ మాట్లాడుతూ నగరంలో 25 వేల ఆటోలు 1, మోటార్ సైకిళ్ళు తిరుగుతున్నాయని అన్నారు. నిధానమే ప్రధానమని వాహనాలను వేగంగా నడపరాదని అన్నారు. చనిపోతే ఆ కొరతను ఒక్కరూ పూడ్చలేరు అన్నారు. ప్రమాదానికి గురైన వారిని కాపాడితే ప్రభుత్వం రూ.5000 రివార్డును ప్రకటిస్తుందన్నారు. తాలూకా సిఐ శ్రీధర్ మాట్లాడుతూ ప్రమాదం లో ఎవరైనా చనిపోతే బాధ కన్నా సొంత కుటుంబంలో జరిగిన వారికి కే దాని బాధ తీవ్రత ఎంతో అర్థమవుతుందన్నారు. తన కుటుంబంలో జరిగిన ప్రమాదమే అందుకు ఉదాహరణగా నిలిచిందని తన స్వీయ అనుభవాన్ని చెప్పుకొచ్చారు. అనంతరం ఎఎంవిఐ బాబుకిషోర్ ఎల్ఎల్ఆర్ డ్రైవింగ్ లైసెన్స్ ఏవిధంగా పొందాలో పవర్ పాయింట్ ద్వారా వివరించారు. చివరగా డిటిసి కళాశాల విద్యార్థులతో రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల అడ్మినిస్ట్రేషన్ డీన్ బివై.మోహన్ అధ్యక్షత వహించగా ఎంవిఐలు సుధాకర్, నాగరాజా నాయక్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిటిసి శాంతకుమారి

వైద్యాధికారుల ఉత్తమ సేవలకు గుర్తింపు

జిల్లా కలెక్టర్‌తో ప్రశంసా పత్రాల ప్రదానం

ప్రజాశక్తి- హాస్పిటల్ కర్నూలు

పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ సర్వేజన హాస్పిటల్ ఉత్తమ సేవలకు గాను పలువురు ఎంపికయ్యారు. ఎంపికైన వారు జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషాతో ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వివిధ విభాగాలు రూపొందించిన శకటాల ప్రదర్శనలో వైద్య ఆరోగ్యశాఖ శకటం మూడో స్థానంలో నిలిచింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శాంతి కళ బహుమతి అందుకున్నారు.

జిజిహెచ్ ఉత్తమ సేవల ప్రశంసలు: ఉత్తమ సేవల ప్రశంసలకు గాను కర్నూలు ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, ప్లాస్టిక్ సర్జరీ విభాగపు హెచ్ఒడి ప్రొఫెసర్ డాక్టర్ మంజులాబాయి, ఆప్తమాలజి హెచ్ఒడి ప్రొఫెసర్ డాక్టర్ కె.రేవతి, జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ కె. విద్యాసాగర్, అనస్తీసియా హెచ్ఒడి డాక్టర్ విశాల, గైనకాలజీ విభాగపు హెచ్ఒడి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలక్ష్మి, పీడియాట్రిక్ హెచ్ఒడి ప్రొఫెసర్ డాక్టర్ జి శారద, సైకియాట్రిక్ హెచ్ఒడి డాక్టర్ ప్రొఫెసర్ ఎన్.నాగేశ్వరరావు, న్యూరాలజీ విభాగపు హెచ్ఒడి ప్రొఫెసర్ డాక్టర్ సి శ్రీనివాసులు, ఒబిజి అసోసియేట్ ప్రొఫెసర్ కె. శ్రీ లత, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ బి.మధు నాయక్, జి. వందన ప్రశంస పత్రాలు అందుకున్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ఉత్తమ సేవలకు: టిబి జిల్లా నియంత్రణ అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్, డిఐఒ నాగప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.అరుణ, సీనియర్ అసిస్టెంట్ ఎడిఎస్ సంపత్ కుమార్, ఎఎంఒ చంద్రశేఖర్, ఎంహెచ్ఎస్ షేక్ మొహమ్మద్ అస్లాంలకు ఉత్తమ సేవల ప్రశంసా పత్రం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.



కలెక్టర్‌తో జ్ఞాపిక అందుకుంటున్న డిఎంహెచ్ఒ, సూపరిన్‌టెండెంట్



ఎస్ఆర్ కాలేజీ ఎదుట రోడ్డుపై నిరసన తెలుపుతున్న విద్యార్థి , ప్రజాసంఘాలు

ఎస్ఆర్‌కళాశాల యాజమాన్యంపై చర్యలు

విద్యార్థి మహిళా సంఘాల డిమాండ్ -రోడ్డుపై బైఠాయించి నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థినిపై క్షుద్ర పూజలతో అత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని , ఎస్ఆర్ కళాశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి, మహిళా సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. గత సోమవారం అర్ధరాత్రి సమయంలో ఎస్ఆర్ కళాశాలలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని గుర్తుతెలియని వ్యక్తి జుట్టు కత్తిరించడమే కాకుండా కత్తితో చెయ్యిని కోసి అత్యాయత్నానికి పాల్పడటాన్ని సోమవారం సాయంత్రం విద్యార్థి, మహిళా, ప్రజా సంఘాలు ఎస్ఆర్ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.అరుణ, ఎన్అలివేలు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప , అబ్దుల్లా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్, నగర ఉపాధ్యక్షులు అబుబకర్, ఐద్వా జిల్లా నాయకులు పద్మ, ధనలక్ష్మి, శ్యామలమ్మ, జయమ్మ , సుజాత ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సోమన్న, ఎస్ఎఫ్ఐ పిఎస్ఎన్ జిల్లా కన్వీనర్ అమర్‌బాబు, యూనివర్సిటీ కన్వీనర్ రామకృష్ణ, పిడిఎస్‌యు జిల్లా నాయకులు రమణ, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శరత్ కుమార్ ఎస్ఎఫ్ఐ నాయకులు పృథ్వీ , మనోహర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కళాశాలలోకి అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి వచ్చి విద్యార్థినిపై క్షుద్ర పూజలు నిర్వహించి హత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. వెంటనే పోలీసులు జోక్యం చేసుకొని ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసును నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. కళాశాల లోని విద్యార్థినిలకు రక్షణ చర్యలు కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థిని బంధువులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో విద్యార్థుల కిడ్నాప్ కలకలం

ప్రజాశక్తి - సి.బెళగల్

సి.బెళగల్‌లోని గురుకుల విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థులు నవీన్, తేజల కిడ్నాప్ అయినట్లు సోమవారం కలకలం రేపింది. విద్యార్థులు నవీన్, తేజతో పాటు వినీత్ కూడా ఉదయం పాఠశాల ఇంటర్‌బెల్ సమయంలో మూత్ర విసర్జన కోసం టీచర్ల క్వార్టర్స్ వైపు వెళ్లారు. అప్పటికే ఐచర్ వాహనంతో కాపు కాచి ఉన్న నలుగురు వ్యక్తులు నవీన్, తేజను మాటల్లో దింపి వాహనంలోకి బలవంతంగా ఎక్కించుకున్నట్లు తెలిసింది. ఇంతలో వాహనంలో నుండి విద్యార్థుల కేకలు వినపడగా కిడ్నాపర్లు వెంటనే వాహనంలో ఎమ్మిగనూరు వైపు తీసుకెళ్లినట్లు వినీత్ అనే విద్యార్థి ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల వద్దకు వెళ్లి చెప్పాడు. వెంటనే ప్రిన్సిపల్, టీచర్లు సిబెళగల్ ఎస్ఐ తిమ్మారెడ్డికి సమాచారం ఇచ్చారు. ఎస్ఐ పోలీస్ సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. సాయంత్రం 5 గంటల సమయంలో విద్యార్థులు ఎమ్మిగనూరులో ఉన్నట్లు గుర్తించి పట్టుకొచ్చి పాఠశాలలో వదిలిపెట్టారు. అసలు ఘటనపై ఎస్ఐ తిమ్మారెడ్డి క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

పశుసంవర్ధక శాఖ ఎడికి ఉత్తమ సేవా పత్రం

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు ఉత్తమ సేవలకు గాను కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పత్రం అందుకున్నారు. గోనెగండ్ల, దేవనకొండ పశు వైద్యశాల పరిధిలో లింగ నిర్ధారిత పిండోత్పత్తి చేయడంలో వెంకటేశ్వర్లు జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచారు. పశుసంవర్ధక శాఖలో ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి పూర్తిస్థాయిలో కృషి చేయడం వల్ల ప్రభుత్వం ఆయనను ఉత్తమ సేవా పత్రానికి ఎంపిక చేసింది. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కర్నూలులో కలెక్టర్ పి.రంజిత్ బాష చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. సోమవారం ఎడి ఎహెచ్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. పశు సంవర్ధక శాఖలో 27 ఏళ్ల సర్వీసులో తన సేవలను గుర్తించి ఉత్తమ సేవా పత్రానికి ఏకగ్రీవంగా ఎంపిక చేసిన ఆదోని కర్నూలు డిడి, జెడిలకు కృతజ్ఞతలు తెలిపారు.


అవార్డు అందుకుంటున్న ఎడిఎహెచ్ వెంకటేశ్వర్లు

పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ రత్నమ్మకు

మండలంలోని ఎస్.లింగందిన్నె పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ రత్నమ్మ కూడా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పత్రం అందుకున్నారు. ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిగా అమలు చేసి ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేసినందుకు ఆమె అవార్డుకు ఎంపికయ్యారు.

బ్రిడ్జిపై నుంచి దూకిన యువకుడు

– తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఆదోని

బ్రిడ్జిపై నుంచి కిందికి దూకడంతో యువకుడు రంగస్వామికి గాయాలయ్యాయి. పట్టణంలోని శంకర్ నగర్ కాలనీకి చెందిన రంగస్వామి వృత్తి రీత్యా భవన నిర్మాణ కార్మికునిగా పని చేస్తున్నారని స్థానికులు తెలిపారు. సోమవారం పాత ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా వెళ్తూ మార్కెట్ యార్డు రోడ్డు వైపు బ్రిడ్జిపై నుంచి కిందికి దూకాడని స్థానికులు చెబుతున్నారు. మానసిక ఆరోగ్యం బాగాలేదని, ఈ ఘటనకు పాల్పడినట్లు చెప్పారు. తీవ్ర గాయాలయ్యాయని మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారని తెలిపారు.


నిరసన చేపడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

'ఈరన్నను హత్య చేసిన వారిని శిక్షించాలి'

ప్రజాశక్తి - ఆదోని

ఆలూరు మండలం అరికెర ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్నను హత్య చేసిన వారిని శిక్షించాలని ఫీల్డ్ అసిస్టెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరేష్ గౌడ్, నాయకులు బొజ్జప్ప, గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈరన్న కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ వేధింపులు లేకుండా చూడాలన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ఫీల్డ్ అసిస్టెంట్ హత్య కేసు

నిందితులను శిక్షించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆలూరు

మండలంలోని అరికెర గ్రామంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్నను హత్య చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి వి.హనుమంతు, సీనియర్ నాయకులు కెపి.నారాయణస్వామి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధి హామీ చట్టంలో గ్రామంలో నిజాయితీగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను హత్య చేయడం దారుణమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా చిరుద్యోగులపై వారి ప్రతాపం చూపడం, ఉద్యోగులను తొలగించడం పరిపాటిగా మారిందని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం డీలర్ షిప్, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన, స్కావెంజర్స్, అనేక చిరుద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరించి వారిని తొలగిస్తున్నారని తెలిపారు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చినా మార్పు లేదని చెప్పారు. చిరుద్యోగులను తొలగించకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఒక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. హత్యకు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న కుటుంబానికి ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. సిపిఎం నాయకులు మైనా, ఈశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నారాయణ స్వామి

కంది కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - హాలహర్వి

హాలహర్వి రైతు సేవా కేంద్రంలో కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎపి మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జీ ప్రహ్లాద రెడ్డి, ఎఒ శివశంకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే కందులు విక్రయించి క్వింటాలుకు రూ.7,550 మద్దతు ధర పొందాలన్నారు. దళారులకు అమ్మి రైతులు మోసపోకండని తెలిపారు. మార్క్‌ఫెడ్ ప్రకాష్ రెడ్డి, విఎఎ ఇంద్రజ, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎఒ శివశంకర్

కంది రైతులు నమోదు చేయించుకోండి : ఎఒ

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు కందులను అమ్ముకోవాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో పేరు నమోదు చేయించుకోవాలని ఎఒ జయలక్ష్మి తెలిపారు. సోమవారం రామదుర్గం గ్రామంలో మార్క్‌ఫెడ్ ద్వారా కందుల కొనుగోలును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కంది పంట సాగు చేసిన ప్రతి రైతూ ఈకేవైసీ చేయించుకున్న వారై ఉండాలని, అలాంటి రైతులు మాత్రమే రైతు సేవా కేంద్రాల్లో కంది పంట అమ్ముకునేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆధార్ కార్డు, పొలం పాసు పుస్తకం, బ్యాంకు పాసు పుస్తకం జిరాక్స్ కాపీలను తీసుకురావాలన్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.7,550లుగా నిర్ణయించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - చిప్పగిరి

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్ఐ సతీష్ కుమార్ సూచించారు. సోమవారం చిప్పగిరి ప్రభుత్వాస్పత్రి దగ్గర వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహనాలు నడిపే సమయంలో బండిపత్రాలు, లైసెన్సు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సుబ్రహ్మణ్యం, శంకర్, రామోజీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి : వైసిపి

ప్రజాశక్తి - ఆలూరు

హత్యకు గురైన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్న కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె.గిరి, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు రామ్ గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ ఆవరణలో మండల కన్వీనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ... ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో కూటమి నాయకులు ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నారని విమర్శించారు. అధికారుల పిలుపు మేరకు ఉపాధి పని దగ్గరకు వెళ్తున్న ఈరన్నను హత్య చేసిన నిందితులను, వారికి సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. వైసిపి కో కన్వీనర్ వీరేష్, జిల్లా కార్యదర్శి ఈరన్న, నాయకులు మర కట్టు ఎల్లప్ప, జీరా గౌడ్, దేవేంద్ర, వరుణ్, శేఖర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు


జెండాను ఆవిష్కరిస్తున్న సిఐ వంశీనాథ్

ఘనంగా జాతీయ ఎలక్ట్రీషన్ దినోత్సవం

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండలో ప్రయివేట్ ఎలక్ట్రీషన్, ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో సోమవారం జాతీయ ఎలక్ట్రీషన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యుత్ అధికారి రవీంద్రబాబు, సిఐ వంశీనాథ్, సర్పంచి భర్త మాల బండ్లయ్య పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జనవరి 27న థామస్ ఆల్వా ఎడిషన్ ప్రపంచానికి వెలుగునిచ్చిన దినంగా పరిగణిస్తూ జాతీయ ఎలక్ట్రీషన్ దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రయివేట్ ఎలక్ట్రీషన్ కార్మికులు పని చేసే సమయంలో పరికరాలను తప్పనిసరిగా వాడాలని, మీపై కుటుంబం ఆధారపడి ఉంటుందని చెప్పారు. కార్మికులందరికీ మండల విద్యుత్ అధికారి, సిఐ చేతుల మీదుగా ఐడి కార్డులు, బ్యాగులు పంపిణీ చేశారు. ప్రయివేట్ ఎలక్ట్రీషన్ అసోసియేట్ మండల అధ్యక్షులు అచ్చుకట్ల చాంద్‌బాష, వైస్ ప్రెసిడెంట్ వీరేష్, జనరల్ సెక్రటరీ పి.రహిమాన్, మధుసూదన్ రెడ్డి, ఖాదర్ బాష, ఇనాయతుల్లా, హుస్సేని, టి.చంద్ర పాల్గొన్నారు.

'5న జాతీయ సమావేశాన్ని జయప్రదం చేయండి'

ప్రజాశక్తి - మంత్రాలయం

విజయవాడలో ఫిబ్రవరి 5న జరిగే జాతీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు గుండు పోగుల నేపాల్, జయరాజ్ మాదిగ, నాగేష్ మాదిగ, ప్రకాష్ రాజ్, జయన్న, రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ కోరారు. సోమవారం కర్నూలు నగరంలో ఉన్న సెంట్రల్ ప్లాజా కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. జిల్లా అధికార ప్రతినిధి ఎం.జయన్న, కర్నూలు జిల్లా కన్వీనర్ ఆర్.విజయ్ కుమార్, నంద్యాల జిల్లా అధ్యక్షులు పి.విజయుడు పాల్గొన్నారు.

30న చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆరాధనోత్సవాలు

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని తంగరడోణ గ్రామంలో వెలిసిన శ్రీచింతలముని, నల్లారెడ్డి స్వాముల 35వ ఆరాధనోత్సవాలు ఈనెల 29, 30న నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పార్వతి, సర్పంచి శంకరమ్మ తెలిపారు. సోమవారం వారు మాట్లాడారు. 29న మాఘ శుద్ధ అమావాస్య ఉదయం గణపతి పూజ, పుణ్యహవాచనం, కంకణాధారణ, ఋత్వికరణం, పంచగవ్యప్రాశనం, కలశస్థాపన, అభిషేకం పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.



అంతర్ రాష్ట్ర భజన పోటీలు

ఆరాధనోత్సవం సందర్భంగా అంతర్ రాష్ట్ర భజన పోటీలు ఈనెల 30న రాత్రి నిర్వహిస్తున్నట్లు పార్వతి తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.25 వేలు, రెండో రూ.20 వేలు, మూడో బహుమతి రూ.15 వేలు, నాలుగో బహుమతి రూ.11 వేలు, ఐదో బహుమతి రూ.10 వేలు, ఆరో బహుమతి రూ.9 వేలు, ఏడో బహుమతి రూ.8 వేలు, ఎనిమిదో బహుమతి రూ.6 వేలు, తొమ్మిదో బహుమతి రూ.5 వేలు, పదో బహుమతి రూ.3 వేలు అందజేయనున్నట్లు చెప్పారు. పోటీలో పాల్గొనేవారు రూ.400 ప్రవేశ రుసుం చెల్లించి పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9849281708, 9000371857 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR), AT KURNOOL
ARBITATION CLAIM PETITION No.54/2024

BETWEEN:
M/S Shriram Chits (India) Pvt Ltd, Kurnool-1 Rep. by it's Manager Legal and Power of Attorney Holder, Kurnool Branch-1. ...DISPUTANT

-Vs-

S.Vijaya Lakshmi. ...OPPONENT

అపోనెంట్ నెం.1కు కోర్టు నోటీసులు

1. S.Vijaya Lakshmi W/o S.Ranganatha Guptha, H.No.91-4-45-1-2-204, Maruthi Nagar, Kurnool.

పై దావా నందు డిస్ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.2,96,748/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో అపోనెంట్ నెం.1కు అయిన మీరు తేది.14-02-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 14-02-2025

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

రోడ్డు ప్రమాదాలపై నిఘా ఉంచాలి : రోటరీ


ప్రజాశక్తి - ఆదోని

రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు, న్యాయవాది జీవన్ సింగ్ కోరారు. సోమవారం ఆదోని రోటరీ క్లబ్ అధ్యక్షులు సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఎస్పీ హేమలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సౌండ్ పొల్యూషన్ డ్రైవింగ్‌తో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మైనరు కారు డ్రైవింగ్ చేయడం వల్ల గత నాలుగు నెలల క్రితం బైపాస్ రోడ్డులో ఒకరు, గత మూడు నెలల క్రితం పట్టణంలో టూవీలర్ ర్యాష్ డ్రైవింగ్ వల్ల మరొకరు చనిపోయారని తెలిపారు. మైనర్లు మోటార్ సైకిల్ నడపకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని చెప్పారు. రోటరీ క్లబ్ సభ్యులు సనతయ్య, సునీల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రామ్‌ప్రసాద్, భరత్ షా, ప్రశాంత్ గాంధీ, సోమశేఖర్ రెడ్డి, రాచోటి సుబ్బయ్య, విట్టా రాజేష్, సాబీర్ బాష, వికాస్ జైన్, నితీష్ గాంధీ, శేషయ్య పాల్గొన్నారు.

ఎంపిడిఒ సుబ్బరాజుకు సన్మానం

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం ఎంపిడిఒ సుబ్బరాజును ఎంపిడిఒ కార్యాలయంలో సన్మానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ ఎంపిడిఒగా కలెక్టర్ రంజిత్ బాష చేతుల మీదుగా అవార్డు అందుకోవడంతో కార్యాలయ సిబ్బంది సోమవారం సన్మానించారు. ఇఒఆర్‌డి యోగేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ సత్యన్న, పిఆర్ ఎఇ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, ఎనర్జీస్ సిబ్బంది, ఆయా గ్రామాల నాయకులు పూలమాల వేసి సన్మానించారు.


సుబ్బరాజును సన్మానిస్తున్న అధికారులు

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE:: KURNOOL
O.S. No.891/2021

Canara Bank Rep. by its Manager, SME Branch, Kurnool. ...Plaintiff.

-Versus-

D.Lakshmi Devi. ...Defendant.

DEFENDANT:
D.Lakshmi Devi, W/o Late Chandra Paul, H.No.87/1081/E-1 & 87/1096-10D, Beside Partha Sarathi Towers, Ganesh Nagar, Kurnool-518002

ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబర్ దావా లోవాది ప్రతివాది అయిన మీ నుండి రావలసిన అప్పును రూ.16,34,082-00/-ను తిరిగి రాబట్టుకొనుటకు వాది మీపై పై కోర్టులో దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణ ఉన్న 13-02-2025వ తేది పగలు 10.30 గంటలకు పై కోర్టులో మీరు గానీ మీ తరపు వకీలు గానీ పైకోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేని యడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

Hearing Date : 13.02.2025

Sri Malik Basha Shaik,
Advocate, Kurnool.
Cell : 9014114204

IN THE COURT OF THE III ADD. JUNIOR CIVIL JUDGE CUM SPL. MOBILE COURT:: KURNOOL
O.S. No.1009 /2022

Canara BankRep. by its Manager, SME Branch, Kurnool ...Plaintiff.

-Versus-

P.Mahesh ...Defendant.

DEFENDANT:
P.Mahesh S/o P.Jammanna, Aged about 32 years, Resident of H.No.77-540, Muzaffar Nagar, Kalluru Manadal, Kurnool-518003

ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబర్ దావా లోవాది ప్రతివాది అయిన మీ నుండి రావలసిన అప్పును రూ.1,85,195/-ను తిరిగి రాబట్టుకొనుటకు వాది మీపై పై కోర్టులో దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణ ఉన్న 24-03-2025వ తేది పగలు 10.30 గంటలకు పై కోర్టులో మీరు గానీ మీ తరపు వకీలు గానీ పైకోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేని యడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

Hearing Date : 24.03.2025

Sri Malik Basha Shaik,
Advocate, Kurnool.
Cell : 9014114204

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE:: KURNOOL
O.S. No.1216/2021

Canara Bank Rep. by its Manager, SME Branch, Kurnool. ...Plaintiff.

-Versus-

Vadla Kiran Kumari. ..Defendant

DEFENDANT :
Vadla Kiran Kumari W/o. Nageshwarachari Aged about 42 years, Hindu, Business, H.No.77/172, Grama Swaraj Sangam, Kallur Estate, Kallur, Kurnool.

ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబర్ దావా లోవాది ప్రతివాది అయిన మీ నుండి రావలసిన అప్పును రూ.2,20,117-00/- ను తిరిగి రాబట్టుకొనుటకు వాది మీపై పై కోర్టులో దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణ ఉన్న 20.02.2025 వ తేది పగలు 10.30 గంటలకు పై కోర్టులో మీరు గానీ మీ తరపు వకీలు గానీ పైకోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేని యడల సదరు దావా నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

Hearing Date : 20.02.2025

Sri Malik Basha Shaik,
Advocate, Kurnool.
Cell : 9014114204

యువగళం పాదయాత్ర చారిత్రాత్మకం : టిడిపి

ప్రజాశక్తి - ఆదోని

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాజకీయంలో చారిత్రాత్మకమని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కొనియాడారు. ఆదోని నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడారు. 2023 జనవరి 27న ప్రారంభమైన నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పునకు నాంది పలికిందని తెలిపారు. 226 రోజుల్లో 3,132 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర 2,097 గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిశారని చెప్పారు. యాత్రలో భాగంగా 70 బహిరంగ సభలు, 155 ముఖాముఖి సమావేశాలు నిర్వహించడంతో పాటు ప్రజలు, కార్యకర్తల సమస్యలను నేరుగా విన్నారని తెలిపారు. పాదయాత్ర మొత్తం 97 నియోజకవర్గాల్లో కొనసాగగా, 90 నియోజకవర్గాల్లో టిడిపి అఖండ మెజారిటీ సాధించిందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతమైందని తెలిపారు. అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్ర శ్రేయస్సు కోసం పోటీ పడ్డారని, చంద్రబాబు మాత్రం రాష్ట్రం కోసమే కాకుండా యావత్ దేశం తరపున దావోస్‌లో నాయకత్వం వహించారన్నారు. నాయకులు రామకృష్ణ, మాబాష ఉన్నారు. **మంత్రాలయం** మండలంలో టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని మాధవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో టిడిపి యువ నాయకులు ఎన్.రామకృష్ణా రెడ్డి, మాజీ సర్పంచి రఘునాథరెడ్డి నేతృత్వంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.


మంత్రాలయంలో సంబరాలు


ఆదోనిలో సంబరాలు చేసుకుంటున్న ఉమాపతి నాయుడు

ప్రకటన

మా కక్షదారురాలు అయిన బి. మునాశిరిషా, D/o. బి. దేవపాల్, ఇ.నెం. 40/211, బంగారుపేట, కర్నూలు గారి వలన ఇన్‌స్ట్రిక్షన్స్ పొంది తెలియజేయు జనరల్ నోటీసు ఏమనగా మా కక్షదారురాలు 20-01-2025 తేదీన కర్నూలు బంగారుపేట నుండి లక్ష్మి జిరాక్స్ సెంటర్‌లో జిరాక్స్ చేసుకొనటకు వెళ్ళుచుండగా మార్గమధ్యంలో ఆమే తాలుకు భూమిపత్రములు, పట్టాదారు పాసుపుస్తకాలు, వగైరాలు మార్గమధ్యంలో పడిపోయినవని వాటిని వెతుకగా దొరకలేదని తెలుపుచు ఆమె కర్నూలు 2వ పట్టణ పోలీసుస్టేషన్‌లో 22-01-2025వ తేదీన పిర్యాదు చేసినది. ఇవి ఎవరికైన దొరికినచో పై అడ్రస్సుకు తెచ్చిఇవ్వగలరని కోరడమైనది.

ఇట్లు
ఆర్.కరుణజ్యోతి
అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ డోన్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం. 1/2025

బి.ఈరన్న తండ్రి అడివప్ప
ఇందిరాగాంధినగర్, వెల్దుర్తి గ్రామం,
మరియు మండలం, కర్నూలు జిల్లా. ... అర్జీదారు

-వర్సెస్-

కె.హైమావతి మరియు ఇతరులు ... రెస్పాండెంట్లు

జనరల్‌నోటీసు

పై నెంబరులో ఐ.పిలో అర్జీదారు బి.ఈరన్న తండ్రి అడివప్ప ఇందిరాగాంధినగర్, వెల్దుర్తి గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా అను నతడు తనను దావాళాదారుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో ఐ.పి అర్జీ దాఖలు చేసినాడు. ఇందు విషయమై ప్రజానికానికి ఎవరికైన ఎమైన అభ్యంతరములు వున్న యెడల 05-02-2025 తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 05-02-2025

బెస్త నాగరాజు,
టి.కె.మురళిక్రిష్ణ,
అర్జీదారు తరుపు న్యాయవాదులు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ ఆదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఇ.పి.నెం.109/2021 ఇన్ ఓ.యస్.నెం.250/2017

పి.వెంకటేశ్వర్‌రెడ్డి. ...డి.హెచ్.ఆర్

-వర్సెస్-

జి.సిద్దేశ్వరగుప్త. ...జె.డి.ఆర్

జనరల్ నోటీసు

జి.సిద్దేశ్వరగుప్త తండ్రి విశ్వనాదం,
ఇంటి.నెం.20/43, పూలబజార్,
ప్రస్తుత నివాసం.ఇంటి.నెం.26-1-91,
చిన్నమార్కెట్ వీధి, కర్నూలు.

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా అర్జీదారు/డి.హెచ్.ఆర్, జె.డి.ఆర్ అయిన మీపై డిక్రి మొత్తం రాబట్టుకొనుటకు మీపై ఇ.పి.నెం. 109/2021 అర్జీ దాఖలు చేసివున్నాడు. ఇందులో జె.డి.ఆర్ అయిన మీకు పై కోర్టు నుండి పలుమార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున ఈ పత్రిక ద్వారా నోటీసులు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 4-2-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదురు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది: 4-02-2025

యస్.యం.డి.హనీఫ్,
డి.హెచ్.ఆర్.అడ్వకేటు, కర్నూలు.

IN THE COURT OF PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) DHONE.
O.S. No. 322/2024

Andhra Pragathi Grameena Bank,
Rep by its Branch Manager, Veldurthi ..... Plaintiff

-Vs-

1. వడ్డె విద్యవర్ధిని,
W/o. వి.చిరంజీవి,
R/o. H.No. 8-62,
వెల్దుర్తి గ్రామం & మండలం,
కర్నూలు జిల్లా. ... ప్రతివాది నెం.1

ప్రతివాది సమన్స్

పై దావాను బ్యాంకు వారు Crop Loan వసూలు కోసం దావా దాఖలు చేసినారు. నీవు కోర్టు సమన్స్ తీసుకొనక తప్పించుకు తిరుగుతున్నావు. కావున పై కోర్టు నందు 21-02-2025 తేదీన ఉదయం 10-30 గం॥లకు నీవు కాని నీ తరపు వకీలు కాని హాజరై ఆక్షేపణలు ఉన్న యడల తెలుపుకొనవచ్చును. లేనంతటనీ పరోక్షమందు తీర్మాణించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 21-02-2025

M. GOPAL REDDY,
B.Com.,B.L.,
Advocate,
Dhone, Nandyal Dist.
Cell : 9440557898.

ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్యాడ్లు పంపిణీ

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేశారు. పాఠశాలలో చదివి ఉద్యోగరీత్యా అనేకచోట్ల స్థిరపడి తెర్నేకల్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌గా ఏర్పడి తాము చదివిన పాఠశాలకు సహాయం చేయాలని పదో తరగతి చదువుతున్న 234 మంది విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు, పాఠశాల విద్యార్థులందరికీ మిఠాయిలను సోమవారం పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటును అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ముఖ్య అతిథులుగా న్యాయమూర్తి, జిల్లా వినియోగదారుల సంఘ సభ్యులు నరహరి నారాయణ రెడ్డి, మాజీ వికారాబాద్ ఎస్పీ నారాయణ మాట్లాడారు. విద్యార్థులు ఏ విధంగా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలో మార్గనిర్దేశనం గురించి వివరించారు. విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. వారు ఆ స్థాయికి రావడానికి ఎలా కష్టపడి చదివి, పట్టుదలతో ఎలా ఉన్నత స్థానానికి ఎదిగారో చెబుతూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. విద్య, ఉద్యోగం, జీవితం ఇలా అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెర్నేకల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బి.సుధాకర్ బాబు, ప్రధాన కార్యదర్శి బి.వెంకప్ప, కోశాధికారి రాజశేఖర్, సభ్యులు సుధాకర్, శేషాద్రి రెడ్డి, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, పోలీసు ఉద్యోగి మధుసూదన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ఉద్యోగ సంఘాల నేతలు

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR), AT KURNOOL
ARBITATION CLAIM PETITION No.62/2024

BETWEEN:
M/S Shriram Chits (India) Pvt Ltd, Nandyala, Rep. by it's Manager Legal and Power of Attorney Holder, Nandyal Branch. ...DISPUTANT

-Vs-

K.Ayyanna & 2 others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 వరకు కోర్టు నోటీసులు

1. K.Ayyanna S/o K.Sunkanna, H.No.2/57,Gokavaram, Kurnool Dist.
2. D.Srinivasulu S/o D.Subbaiah, W/as Driver, A.P.S.R.T.C,I.D.No.427948, Kurnool -2,H.No.3184/1,B.C.Colony, Rudravaram Village, Kurnool.
3. M.Naresh S/o M.Jakarayyan, H.No.1-35/87/19, Indra Nagar, Atmakur.

పై దావా నందు డిస్ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.2,00,645/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.14-02-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 14-02-2025

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టు కర్నూలు అట్ ఆదోని
I.A.No. 38/2023 IN C.M.A.No.13/2018

Betwenn :
శ్రీమతి కె.పి.శారదమ్మ. ...అప్పిలెంట్/పిటిషనర్

V/s.

శివశంకరయ్య Died by L.Rs.,
మరియు ఇతరులు. ...రెస్పాండెంట్స్

నోటీస్ టు రెస్పాండెంట్ నెం.5

టు,
శ్రీమతి మల్లమ్మ W/o చంద్రయ్య స్వామి,
D/o లేట్ శవశంకరయ్య, వయసు 50 సం॥లు,
నివాసం గూళ్యం గ్రామం, హాలహర్వి మండలం,
కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై తెలిపిన అప్పిలెంట్ వారు రెస్పాండెంట్ నెం.1 శివ శంకరయ్య మరణించినందున అతని వారసురాలైన రెస్పాండెంట్ నెం.5 అయిన మీకు పై కోర్టు నుండి I.A.No:38 OF 2023 నందు నోటీసు పంపిననూ తీసుకోనందున కోర్టు వారి ఆదేశాలు మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా పై తెలిపిన CMA.No.13/2018 వాయిదా తేది:30-01-2025 ఉదయం 10.30 గంటలకు రెస్పాండెంట్ నెం.5 అయిన మీరు కోర్టు ముందు హాజరు కావలెనని, మీ తరపున ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల మీరు ఖుద్దుగా గాని, మీ వికీలు ద్వారా గాని కోర్టుకు హాజరై మీ అభ్యంతరాలను తెలుపవచ్చును. రెస్పాండెంట్ నెం.5 అయిన మీరు హాజరు కాని యెడల పై కోర్టు వారు పై కేసులో పిటిషనరు పరముగా మీ పరోక్షముగా తీర్మానము చేయుదురని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఆర్డరు మేరకు //

వాయిదా తేది: 30-01-2025

శ్రీ కె. వీరన్న నాయుడు, B.com., LL.B.,
పిటిషనర్ తరపు అడ్వోకేట్,
ఆదోని - 518301,
ఫోన్ నెం.9676003287

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టు కర్నూలు అట్ ఆదోని
I.A.No. 39/2023 IN C.M.A.No.13/2018

Betwenn :
శ్రీమతి కె.పి.శారదమ్మ. ...అప్పిలెంట్/పిటిషనర్

V/s.

శివశంకరయ్య Died by L.Rs.,
మరియు ఇతరులు. ...రెస్పాండెంట్స్

నోటీస్ టు రెస్పాండెంట్ నెం.5

టు,
శ్రీమతి మల్లమ్మ W/o చంద్రయ్య స్వామి,
D/o లేట్ శవశంకరయ్య, వయసు 50 సం॥లు,
నివాసం గూళ్యం గ్రామం, హాలహర్వి మండలం,
కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై తెలిపిన అప్పిలెంట్ వారు రెస్పాండెంట్ నెం.1 శివ శంకరయ్య మరణించినందున అతని వారసురాలైన రెస్పాండెంట్ నెం.5 అయిన మీకు పై కోర్టు నుండి I.A.No:39 OF 2023 నందు నోటీసు పంపిననూ తీసుకోనందున కోర్టు వారి ఆదేశాలు మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా పై తెలిపిన CMA.No.13/2018 వాయిదా తేది:30-01-2025 ఉదయం 10.30 గంటలకు రెస్పాండెంట్ నెం.5 అయిన మీరు కోర్టు ముందు హాజరు కావలెనని, మీ తరపున ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల మీరు ఖుద్దుగా గాని, మీ వికీలు ద్వారా గాని కోర్టుకు హాజరై మీ అభ్యంతరాలను తెలుపవచ్చును. రెస్పాండెంట్ నెం.5 అయిన మీరు హాజరు కాని యెడల పై కోర్టు వారు పై కేసులో పిటిషనరు పరముగా మీ పరోక్షముగా తీర్మానము చేయుదురని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఆర్డరు మేరకు //

వాయిదా తేది: 30-01-2025

శ్రీ కె. వీరన్న నాయుడు, B.com., LL.B.,
పిటిషనర్ తరపు అడ్వోకేట్,
ఆదోని - 518301,
ఫోన్ నెం.9676003287

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టు కర్నూలు అట్ ఆదోని
I.A.No. 40/2023 IN C.M.A.No.13/2018

Betwenn :
శ్రీమతి కె.పి.శారదమ్మ. ...అప్పిలెంట్/పిటిషనర్

V/s.

శివశంకరయ్య Died by L.Rs.,
మరియు ఇతరులు. ...రెస్పాండెంట్స్

నోటీస్ టు రెస్పాండెంట్ నెం.5

టు,
శ్రీమతి మల్లమ్మ W/o చంద్రయ్య స్వామి,
D/o లేట్ శవశంకరయ్య, వయసు 50 సం॥లు,
నివాసం గూళ్యం గ్రామం, హాలహర్వి మండలం,
కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై తెలిపిన అప్పిలెంట్ వారు రెస్పాండెంట్ నెం.1 శివ శంకరయ్య మరణించినందున అతని వారసురాలైన రెస్పాండెంట్ నెం.5 అయిన మీకు పై కోర్టు నుండి I.A.No:40 OF 2023 నందు నోటీసు పంపిననూ తీసుకోనందున కోర్టు వారి ఆదేశాలు మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా పై తెలిపిన CMA.No.13/2018 వాయిదా తేది: 30-01-2025 ఉదయం 10.30 గంటలకు రెస్పాండెంట్ నెం.5 అయిన మీరు కోర్టు ముందు హాజరు కావలెనని, మీ తరపున ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల మీరు ఖుద్దుగా గాని, మీ వికీలు ద్వారా గాని కోర్టుకు హాజరై మీ అభ్యంతరాలను తెలుపవచ్చును. రెస్పాండెంట్ నెం.5 అయిన మీరు హాజరు కాని యెడల పై కోర్టు వారు పై కేసులో పిటిషనరు పరముగా మీ పరోక్షముగా తీర్మానము చేయుదురని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఆర్డరు మేరకు //

వాయిదా తేది: 30-01-2025

శ్రీ కె. వీరన్న నాయుడు, B.com., LL.B.,
పిటిషనర్ తరపు అడ్వోకేట్,
ఆదోని - 518301,
ఫోన్ నెం.9676003287